# అపొస్తలుల కార్యాల్లోని మార్పులు, మార్పులు-కానివి

మార్పిడికి సంబంధించిన ఉదాహరణలు అపొస్తలుల కార్య గ్రంథంలో యివ్వబడ్డాయి. మొదటి శతాబ్దపు సువార్తికులు ప్రసంగించడం, విన్నవారు సువార్తకు వెంటనే విధేయులవ్వడం చూస్తుంటే, మన హృదయాలు పులకరిస్తాయి. రక్షణయందు యితరులు ఆనందించడం చూస్తుంటే, మనం కూడా ఆనందిస్తాం. ఏదియెలాగున్నా, కొన్ని సార్లు, అదే మనుష్యులు బోధ చేయడం, ఫలితాలు రాక నిరాశపడినట్టునూ మనం చదువుతాం. విన్న శ్రోతలు మార్పు చెందకుండ వెళ్ళిపోయారు. మార్పు పొందిన వారికి, మార్పు పొందని వారికి మధ్య ఉన్న వ్యత్యాసమేమి? ఈ సమయంలో మనం చదవబోయేది అదే.

## మార్పులో ఉండే ప్రధాన సూత్రాలు

మార్పును గూర్చియు, రక్షణ సంకల్పమును గూర్చియు క్రొత్త నిబంధన యొక్క స్పష్టమైన బోధను మనం గ్రహించాలి. ఈ సంకల్పానికి చాలా సూత్రాలున్నాయి. ఈ సూత్రాలు లింకులవలె అతుకబడి, దేవునితో నరుడు తిరిగి బంధింపబడే గొలుసులా మారాలి. ఈ పాఠంలో మనలను రక్షిస్తాయని చెప్పబడే అంశాలను మనం చూద్దాం. అవి మూడు హెడ్డింగుల క్రింద వస్తాయి.

### పరలోకం యొక్క భాగం

1. దేవుడు (2 తిమోతి 1:8, 9). రక్షణకు అసలు ప్రణాళిక వేసింది, రూపు దిద్దింది ఆయనే గనుక, దేవుడు రక్షిస్తాడు అని చెప్పబడింది. సకల ఆశీర్వాదములకు మూలము ఆయనే. ఆయన బ్లూ ప్రింట్స్ గీశాడు; మన రక్షణను ఆయన సంకల్పించాడు.

2. కృప (ఎఫెసీ. 2:5). రక్షణ అనుగ్రహించుటకు దేవుడు బద్ధుడు కాదు. అభాగ్యులకు ఆయన చూపే దయ అది. “కృప” అంటే అర్థం అదే. రక్షింపబడడానికి మనం పాత్రులం కాదు.

3. క్రీస్తు (మత్తయి 1:21). తన కుమారుని అనుగ్రహించడంలో దేవుని కృప ఉదహరింపబడింది (యోహాను 3:16). యేసుక్రీస్తు మన రక్షకుడు.

4. క్రీస్తు రక్తము (మత్తయి 26:28). కల్వరిలో చిందింపబడిన యేసు రక్తము

పాపమునకు శాంతికరమైయుంది. రక్తం చిందింపబడకుండ పాపక్షమాపణ కలుగదు (హెబ్రీ. 9:22).

5. **పరిశుద్ధాత్మ** (1 కొరింథీ. 6:11). క్రీస్తు వెళ్లిన తరువాత పరిశుద్ధాత్మ ఈ లోకానికి పంపబడ్డాడు. రక్షణ సంకల్పం మానవులకు బయలుపరచడం ఆయన పాత్రయైయుంది. ఆయన కొందరిని ప్రేరేపించాడు, వారికి వాక్‌శక్తి అనుగ్రహించాడు (అపో. 2:4). ఆత్మచే వాక్యము మనుష్యులకు అందించబడింది.

6. **దేవుని వాక్యము లేక సువార్త** (రోమా 1:16). సువార్త సందేశంలో రక్షించు దేవుని శక్తి ఉంది. ఆ సందేశమందు విశ్వాసముంచే ప్రతివాడు రక్షింపబడే అవకాశం గలవాడైయున్నాడు.

ఇంతవరకు ప్రస్తావింపబడిన సూత్రాలన్నీ మానవుని కోసం విస్తరింపజేయబడిన పరలోకపు భాగమైయుంది. వీటిలో ప్రతి ఒక్కటి గొలుసులోని లింకులా అవసరమే. పథకంలో ఉన్న ఒక మూలం మీద రక్షణ ఉన్నదని చెప్పబడినంత మాత్రాన, మరో చోట యితర మూలాంశాల మీద ఆధారపడినట్టు చెప్పబడినంత మాత్రాన పరస్పర విరుద్ధ ముందని ఎవడును భావించనక్కరలేదు.

### మానవ సహకారితం

రక్షణ సంకల్పంలో రెండవ భాగము మనం చదువుతూ ఉండగా, మనిషికి సంబంధించిన కొన్ని ప్రధాన సూత్రాలున్నాయి. 2 కొరింథీ. 4:7 ప్రకారం, శ్రోతలకు సువార్త మట్టి ఘటములలో కొనిపోబడుతుంది (రోమా 11:14; 1 కొరింథీ. 9:22లను చూడు). సువార్త ప్రకటన లేక ఉపదేశంవలన తేబడింది. 1 కొరింథీ. 1:21 యిలా అంటుంది, "దేవుని జ్ఞానానుసారముగా (కాక) లోకము తన జ్ఞానముచేత దేవునిని ఎరుగకుండినందున, సువార్త ప్రకటనయను వెఱ్ఱితనముచేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను."

### పాపియొక్క భాగం

ఒక విధంగా, పాపి తన్ను తాను రక్షించుకొంటాడు (అపో. 2:40). ఎలా? తాను విన్నప్పుడు (మార్కు 16:16; రోమా 10:17), మారుమనస్సు పొంది (అపో. 17:30, 31; 2 కొరింథీ. 7:10), క్రీస్తునందు తన విశ్వాసాన్ని ఒప్పుకొని (రోమా 10:10), బాప్తిస్మం పొందుటచేత (1 పేతురు 3:21).

మనుష్యులు "తమ్మును తాము రక్షించుకొంటారు" గనుకను, మనుష్యులచే ఆచరింపబడే ఈ ప్రధాన సూత్రాలు రక్షిస్తాయి గనుకను, దేవుడు ఆజ్ఞాపించినవాటిని ఆచరించుటవల్ల మనుష్యులు తమ్మును తాము రక్షించుకొంటారని తేలుతుంది. ప్రభువైన యేసు మన రక్షకుడని మనకు తెలుసుననుకో. రక్షణ సంకల్పంలోని ఈ మెట్లు రక్షిస్తాయంటే యేసు రక్షించుటకు ముందు అవి అంగీకరించవలసిన షరత్తులుగా ఉన్నాయని అర్థం.

## మార్పు పొందు-మార్పు పొందని వాటి తారతమ్యాలు

అపొస్తలుల కార్య గ్రంథంలో, సువార్త ప్రకటింపబడినప్పుడు, మార్పు పొందిన, మార్పు పొందని వారి మధ్యగల వ్యత్యాసమేమి?

అపో. 8లో, ఐతియొపీయుడైన నోబుల్‌మన్‌ను గూర్చి జాగ్రత్తగా గుర్తించుదాం. అతని కొరకు దేవుడు ఏం చేశాడు? అతడు రక్షింపబడాలని ఆయన కోరాడా? తప్పక. క్రీస్తు అతని కొరకు చనిపోయాడా? అవును. పరిశుద్ధాత్మ అతని కొరకు ఏమైనా చేశాడా? అవును, సమాచారమందించడానికి సువార్తికుని ప్రేరేపించాడు. సువార్త ఆ మనిషి కొరకు కూడా.

ఇప్పుడు, అపో. 24లోని ఫేలిక్స్ కేసును గమనించుదాం. అతడు మార్పు చెందలేదు. అతని గూర్చి మన ప్రశ్నలనడుగుదాం. దేవుడు అతని కొరకు ఏమి చేశాడు? దేవుడతని ప్రేమించాడా? అవును. యేసు అతని కొరకు మరణించాడా? నిశ్చయత కలిగియుండ డానికి, దేవుడతనికి దైవప్రేరేపిత వర్తమానం ప్రసాదించాడా? నిజానికి అలానే చేశాడు. ఐతియొపీయునికి ఏమి చేశాడో ఫేలిక్స్‌కు కూడా దేవుడు అదే చేశాడు. వారిద్దరి మధ్యనున్న వ్యత్యాసం – ఒకనికి అవకాశం అనుగ్రహింపబడింది, మరియొకనికి అవకాశం అనుగ్రహింపబడలేదు అనేది కాదు. వారిద్దరికి ఆయన ఒక్కటిగానే చేశాడు.

పైగా, ఒకడు అంగీకరించగలిగాడు, మరొకడు అంగీకరించలేక పోయాడు అనే వాస్తవంలో కూడా వ్యత్యాసం లేదు. ఏదో ఒక పాపి దాన్ని అంగీకరింపగల సామర్థ్యం లేనివాడైయుంటే, సువార్త యొక్క ఆహ్వానం పరిహాస పాత్రమైయుంటుంది.

మానవ సహకారిత ప్రయోగంలోనేమైనా వ్యత్యాసముందా? ఫిలిప్పు ఐతియొపీయా నోబుల్‌మన్‌కు సువార్తను ప్రకటించినట్టు మనం గమనించుదాం – అలాగే పౌలు ఫేలిక్సుకు చేశాడు. అది కూడా వ్యత్యాసం కానేరదు.

అయితే, వ్యత్యాసమేమి? ఉన్న ఒకే ఒక వ్యత్యాసం పాపులచే యివ్వబడ్డ జవాబులు. ఒకడు లోబడ్డాడు, మరొకడు లోబడలేదు. ఒకడు మారుమనస్సు పొంది, తన విశ్వాసాన్ని ఒప్పుకొనడానికి ధైర్యముంది, మరొకనికి అది లేదు. ఒకడు నీళ్లలోనికి దిగి బాప్తిస్మం పొందడానికి యిష్టపడ్డాడు. మరొకడు యిష్టపడలేదు.

## ముగింపు

నీవు యిప్పుడు రక్షింపబడకపోతే, మాకు దేవుడు చేసినంత నీకు చేయనందువలన కాదు. రక్షింపబడ సామర్థ్యంలేని వాడవైయున్నందున అనేది అంతకంటే కాదు. రక్షణ సందేశం నీ వద్దకు తేకుండ యితరులు నిరాకరించినందున కూడా కాదు. అది కేవలం నీవు యిష్టపడనందుననే (మత్తయి 23:37 చూడు).